| మత్తయి సువార్త 15వ అధ్యాయము | | Matthew Chapter 15 |
|---|---|---|
| ఆ సమయమున యెరూషలేము నుండి శాస్త్రులును పరిసయ్యు లును యేసు నొద్దకు వచ్చి - | 1 | Then **came** to Jesus scribes and Pharisees, which were of Jerusalem, saying, **Mark 7:1** |
| "నీ శిష్యులు చేతులు కడుగుకొనకుండా భోజనము చేయు చున్నారే, వారెందు నిమిత్తము పెద్దల పారంపరాచార్యమును అతిక్రమించు చున్నారు" అని అడిగిరి. | 2 | Why do thy disciples transgress the **tradition** of the elders? for they wash not their hands when they eat bread. **Mark 7:5, Gal 1:14** |
| అందుకాయన - "మీరును మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు? | 3 | **But he answered and said unto them, *Why do ye also transgress the commandment of God by your tradition?*** |
| తలిదండ్రులను ఘనపరచుమనియు, తండ్రినైనను తల్లినైనను దూషించు వాడు తప్పక మరణము పొందవలెననియు దేవుడు సెలవిచ్చెను. . | 4 | ***For God commanded, saying, Honour thy father and mother: and, He that curseth father or mother, let him die the death.*** **Exod 20:12, 21:17, Lev 20:9, Dt 5:16, 27:16, Prov 30:17** |
| మీరైతే ఒకడు తన తండ్రినైనను తల్లినైనను చూచి నావలన నీకేది ప్రయోజనమగునో అది దేవార్పితమని చెప్పినయెడల | 5 | ***But ye say, Whosoever shall say to his father or his mother,It is a gift bywhatsover thou mightest be profited by me;*** **Mark 7:11** |
| అతడు తన తండ్రినైనను తల్లినైనను ఘనపరచనక్కర లేదనిచెప్పు చున్నారు. మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు. | 6 | ***And honour not his father or his mother, he shall be free. Thus have ye made the commandment of God of none effect by your tradition.*** |
| వేషధారులారా",<br>"ఈ ప్రజలు నోటి మాటతో నాయొద్దకు వచ్చుచున్నారు<br>పెదవులతో నన్ను ఘనపరచుచున్నారు గాని<br>తమ హృదయమును నాకు దూరముగా చేసికొని యున్నారు. వారు నాయెడల చూపు భయభక్తులు<br>మానవుల విధులను బట్టి వారు నేర్చుకొనినవి" (యెషయా *29:13*)<br>"అని మిమ్మును గూర్చి ప్రవచించిన మాట సరియే" అని వారితో చెప్పి | 7<br>8<br>9 | ***Ye hypocrites, well did Esaias prophesy of you, saying,*** **Mark 7:6**<br>***This people draweth nigh unto me with their mouth, and honoureth me with their lips; but their heart is far from me.*** **Isa 29:13, Mark 7:6**<br>***But in vain they do worship me, teaching for doctrines the commandments of men.*** **Isa 29:13, Mark 7:7** |
| జనసమూహములను పిలిచి – "మీరు విని గ్రహించుడి. | 10 | And **he** called the multitude, and said unto them, ***Hear, and understand:*** **Mark 7:14** |
| నోట పడునది మనుష్యుని అపవిత్రపరచదు గాని నోటి నుండి వచ్చునదియే మనుష్యుని అపవిత్రపరచును"అని వారితోచెప్పెను | 11 | ***Not that which goeth into the mouth defileth a man; but that which cometh out of the mouth, this defileth a man.*** |
| అంతట ఆయన శిష్యులు వచ్చి, "పరిసయ్యులు ఆ మాట విని అభ్యంతర పడిరని నీకు తెలియునా" అని ఆయనను అడుగగా, | 12 | Then came his disciples, and said unto him, Knowest thou that the Pharisees were offended, after they heard this saying? |
| ఆయన – "పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్కయు పెల్లగింపబడును. | 13 | But he answered and said, ***Every plant, which my heavenly\ather hath not planted, shall be rooted up.*** **John 15:2, 1st Cor 3:11** |
| వారి జోలికి పోకుడి. వారు గ్రుడ్డి వారైయుండి గ్రుడ్డివారికి త్రోవ చూపువారు. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవ చూపిన యెడల వారిద్దరు గుంటలో పడుదురు గదా" అనెను. | 14 | ***Let them alone: they be blind leaders of the blind. And if the blind lead the blind, both shall fall into the ditch.*** **Hos 4:17 Isa 9:16, Mal 2:8, Matt 23:16, Luke 6:39** |
| అందుకు పేతురు– "ఈ ఉపమాన భావము మాకు తెలుపుము" అని ఆయనను అడుగగా, | 15 | Then **answered** Peter and said unto him, Declare unto us this parable. **Mark 7:17** |
| ఆయన – "మీరును ఇంతవరకు అవివేకులై యున్నారా? | 16 | And Jesus said, ***Are ye also yet without understanding?*** **Matt 16:9, Mark 7:18** |
| నోటిలోనికి పోవునదంతయు కడుపులోనికి పోయి బహిర్భూమిలో విడవబడును, గాని నోటిలో నుండి | 17 | ***Do not ye yet understand, that whatsoever entereth in at the mouth goeth into the belly, and is cast out into the draught?*** |
| బయటకు వచ్చునవి హృదయములో నుండి వచ్చును ఇవే మనుష్యుని అపవిత్రపరచునని మీరు గ్రహింపరా? | 18 | ***But those things which proceed out of the mouth come forth from the heart; and they defile the man.*** **James 3:6** |

| | | |
|---|---|---|
| దురాలోచనలు,నరహత్యలు, వ్యభిచారములు, వేశ్యాగమన ములు, దొంగతనములు, అబద్ధసాక్ష్యములు, దేవదూషణ ములు అన్నియు హృదయములో నుండియే వచ్చును. | 19 | ***For out of the heart proceed evil thoughts, murders, adulteries, fornications, thefts, false witness, blasphemies:*** **Gen 6:5, Gen 8:21, Prov 6:14, Jer 17:9, Matt 5:28, Mark 7:21** |
| ఇవే మనుష్యులను అపవిత్ర పరచును. కాని చేతులు కడుగుకొనక భోజనము చేయుట మనుష్యుని అపవిత్ర పరచదు" అని చెప్పెను. | 20 | ***These are the things which defile a man: but to eat with unwashen hands defileth not a man.*** |
| యేసు అక్కడనుండి బయలుదేరి తూరు సీదోను ప్రాంతములకు వెళ్ళగా - | 21 | Then Jesus **went** thence, and departed into the coasts of Tyre and Sidon. **Mark 7:24** |
| ఇదిగో ఆ ప్రాంతము నుండి ఒక కనాను స్త్రీ వచ్చి - "ప్రభువా, దావీదు కుమారుడా నన్ను కరుణింపుము నా కుమార్తె దయ్యము పట్టి బహుగా బాధ పడుచున్నది" అని కేకలు వేసెను. | 22 | And, behold, a **woman** of Canaan came out of the same coasts, and cried unto him, saying, Have mercy on me, O Lord, thou **son** of David; my daughter is grievously vexed with a devil. **Mark 7:25 Matt 9:27, Matt 20:30, Mark 10:47, Luke 18:38** |
| అందుకాయన ఆమెతో ఒక మాటయైనను చెప్పలేదు. అప్పుడాయన శిష్యులు వచ్చి - "ఈమె మన వెంబడి వచ్చి కేకలు వేయుచున్నది గనుక ఈమెను పంపి వేయుము" అని ఆయనను వేడుకొనగా | 23 | But he answered her not a word. And his disciples came and besought him, saying, Send her away; for she crieth after us. |
| ,ఆయన - "ఇశ్రాయేలు ఇంటివారైై నశించిన గొఱ్ఱెల యొద్దకే గాని మరి ఎవరి యొద్దకును నేను పంపబడలేదు" అనెను. | 24 | But he answered and said, ***I am not sent but unto the lost sheep of the house of Israel.*** **Isa 53:6 Jer 50:6, 17 Matt 10:6 1st Peter 2:25 Matt 10:6, Acts 3:26, 13:46 Rom 11:1** |
| అయినను ఆమె వచ్చి ఆయనకు మ్రొక్కి -"ప్రభువా, నాకు సహాయము చేయుము" అని అడిగెను. | 25 | Then came she and worshipped him, saying, Lord, help me. |
| అందుకాయన "పిల్లల రొట్టె తీసుకొని కుక్క పిల్లలకు వేయుట యుక్తము కాదు" అని చెప్పగా, | 26 | But he answered and said, ***It is not meet to take the children's bread, and to cast it to dogs.*** **Matt 7:6, Mark 7:27, Phil 3:2, Rev 22:15** |
| ఆమె - "నిజమే ప్రభువా, కుక్కపిల్లలు కూడా తమ యజమానుల బల్ల మీదనుండి పడు ముక్కలను తినును గదా" అని చెప్పెను. | 27 | And **she** said, Truth, Lord: yet the dogs eat of the crumbs which fall from their masters' table. **Mark 7:28** |
| అందుకాయన - "అమ్మా, నీ విశ్వాసము గొప్పది నీవు కోరినట్లే జరుగును గాక" అని ఆమెతో చెప్పెను. ఆ ఘడియలోనే ఆమె కుమార్తె స్వస్థత నొందెను. | 28 | Then Jesus **answered** and said unto her, ***O woman, great is thy faith: be it unto thee even as thou wilt.*** And her daughter was made whole from that very hour. **Mark 7:29** |
| యేసు అక్కడ నుండి వెళ్ళి, గలిలయ సముద్రతీరమునకు వచ్చి, కొండెక్కి అక్కడ కూర్చొని యుండగా, బహు జన సమూహములు | 29 | And Jesus **departed** from thence, and came nigh unto the sea of Galilee; and went up into a mountain, and sat down there. **Mark 7:31** |
| ఆయన యొద్దకు కుంటివారు, గ్రుడ్డివారు, మూగవారు. అంగహీనులు మొదలైన అనేకులను తీసుకొని వచ్చి ఆయనపాదముల యొద్ద పడవేసిరి. ఆయన వారిని | 30 | And great multitudes came unto him, having with them those that were lame, blind, dumb, maimed, and many others, and cast them down at Jesus' feet; and he healed them: |
| స్వస్థపరచెను.మూగవారు మాట్లాడుట, అంగహీనులు బాగుపడుట, కుంటివారు నడచుట, గ్రుడ్డివారు చూచుటయును చూచి జనసమూహములు ఆశ్చర్యపడి ఇశ్రాయేలు దేవుని మహిమపరచిరి. | 31 | Insomuch that the multitude **wondered**, when they saw the dumb to speak, the maimed to be whole, the lame to walk, and the blind to see: and they glorified the God of Israel. **Mark 7:37** |
| అంతట యేసు తన శిష్యులను పిలిచి - "ఈ ప్రజలు నేటికి మూడుదినముల నుండి నాయొద్ద నున్నారు. వారికి తినుట కేమియు లేదు, గనుక వారి మీద కనికర పడుచున్నాను వారు మార్గములో మూర్ఛ పోవుదురేమో నని వారిని ఉపవాసముతో పంపివేయుటకు నాకు మనస్సు లేదు" అని వారితో చెప్పగా, | 32 | Then Jesus **called** his disciples unto him, and said, ***I have compassion on the multitude, because they continue with me now three days, and have nothing to eat: and I will not send them away fasting, lest they faint in the way.*** **Mark 8:1** |
| ఆయన శిష్యులు "ఇంత గొప్ప జన సమూహమును తృప్తిపరచుటకు కావలసిన రొట్టెలు అరణ్య ప్రదేశములో మన కెక్కడనుండి వచ్చును" అని ఆయనతో అనిరి. | 33 | And his disciples say unto him, **Whence** should we have so much bread in the wilderness, as to fill so great a multitude? **Numbers 11:22, 2nd Kings 4:43** |
| యేసు "మీ యొద్ద ఎన్ని రొట్టెలున్నవి?" అని వారిని అడుగగా, వారు - "ఏడు రొట్టెలును కొన్ని చిన్న చేపలును ఉన్నవి" అనిరి. | 34 | And Jesus **saith** unto them, ***How many loaves have ye?*** And they said, **Seven**, and a few little fishes. **Mark 8:5 Matt 16:10** |
| ఆయన "నేల మీద కూర్చుండుడి" అని జనసమూహముల కాజ్ఞాపించి, | 35 | And he commanded the multitude to sit down on the ground. |

| | | |
|---|---|---|
| ఆ ఏడు రొట్టెలను ఆ చేపలను పట్టుకొని కృతజ్ఞతాస్తుతులను చెల్లించి వాటిని విరిచి తన శిష్యుల కీయగా, వారు జనసమూహములకు వడ్డించిరి. | **36** | And he took the seven loaves and the fishes, and gave **thanks**, and brake them, and gave to his disciples, and the disciples to the multitude. **Deut 8:10, 1st Samuel 9:13, Matt 14:19, Luke 22:19** |
| వారందరు తిని తృప్తి పొందిన తరువాత మిగిలిన ముక్కలు ఏడు గంపల నిండా ఎత్తిరి. స్త్రీలును | **37** | And they did all eat, and were **filled**: and they took up of the broken meat that was left seven baskets full. **Psa 103:5, Psa 104:28, Psa 136:25, Psa 145:15** |
| పిల్లలును గాక తినినవారు నాలుగువేల మంది పురుషులు. | **38** | And they that did eat were four thousand men, beside women and children. |
| జనసమూహములను పంపివేసిన తరువాత ఆయన దోనె యెక్కి మగదాను ప్రాంతములకు వెళ్ళెను. | **39** | And he sent away the multitude, and took **ship**, and came into the coasts of Magdala. **Mark 8:10** |